

# పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు

## 2024–2025

## (Panchayats Development Plans)

## (GPDP/BPDP/ DPDP)


కమీషనర్

పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి కార్యాలయం

# పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు

# (Panchayats Development Plans)

## విషయ సూచిక


1. నేపధ్యం, ఆవశ్యకత ........................................................................................ 1
2. వివిధ స్థాయిలలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు ....................................................1
3. ప్రజా ప్రణాళికా ఉద్యమం యొక్క లక్ష్యాలు ................................................................2
4. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ కొరకు ఏర్పాట్లు ......................................... 4–5

   A. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీలో ఆయా స్థాయి అధికారుల బాధ్యతలు

   B. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ కార్యాచరణ పట్టిక

5. పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీలో కొన్ని ముఖ్యాంశాలు.................................... 6–11

   A1 గ్రామపంచాయతీ ఫంక్షనల్ కమిటీలు – పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు

   A2 మండల ప్రజా పరిషత్ కమిటీలు

   A3 జిల్లా ప్రజా పరిషత్ స్టాండింగ్ కమిటీలు

   B. గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యలు

6. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ విధానం ............................................ 11–25

స్టెప్: 1: గ్రామపంచాయతీ ప్లానింగ్ ఫెసిలిటేషన్ టీం (GPPFT) ఏర్పాటు

స్టెప్: 2: గత GPDP యొక్క అమలు నివేదిక తయారీ

స్టెప్: 3: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల థీముల ఎంపిక

స్టెప్: 4: బాల సభ మరియు మహిళా సభల నిర్వహణ

స్టెప్: 5: మొదటి గ్రామ సభ నిర్వహణ

స్టెప్: 6: గ్రామ సభ సమాచారాన్ని మొబైల్ యాప్ లో నమోదు చేయుట

స్టెప్: 7: రిసోర్స్ ఎన్వలప్ లేదా ఆర్థిక వనరులు

స్టెప్: 8: చిత్తు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ

స్టెప్: 9: ప్రణాళికా పనులు – నిధుల కేటాయింపు నియమాలు

✓ అన్ని గ్రామపంచాయతీలలో తప్పనిసరిగా చేపట్టే సాధారణ కార్యకలాపాలు

స్టెప్: 10: రెండవ గ్రామ సభ నిర్వహణ

స్టెప్: 11: తుది GPDP ని మండల స్థాయి టీం స్క్రూటినీ చేయుట

స్టెప్: 12: తుది GPDP కి గ్రామపంచాయతీ ఆమోదం

7. e– గ్రామ్ స్వరాజ్ పోర్టల్ లో తుది GPDP నమోదు చేసే విధానం .............................. 26–36

8. మండల పంచాయతీ ప్రణాళిక తయారీ విధానం (BPDP)........................................ 37

9. జిల్లా పంచాయతీ ప్రణాళిక తయారీ విధానం (DPDP) ............................................ 38

10. జాతీయ పంచాయతీ అవార్డులు .............................................................................. 39

11. Annexure ............................................................................................ 40–41

# పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు

# (Panchayats Development Plans)

## I. నేపథ్యం, ఆవశ్యకత

ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే మన దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది. అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసుకుని, అమలు పరిచే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకే కాకుండా స్థానిక ప్రభుత్వాలయిన గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్ మరియు జిల్లా ప్రజా పరిషత్ లపై కూడా ఉన్నది.

రాజ్యాంగం లోని 243 G ఆర్టికల్ పంచాయతీలను స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించి, వాటి ద్వారా ప్రజల ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం సాధించడానికి ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించింది. స్థానిక ప్రభుత్వంగా గ్రామ పరిపాలనా బాధ్యతను అప్పగించడం ద్వారా, స్థానిక ప్రజలకు కావలసిన కనీస సేవలను మరియు వారి సమస్యలను పరిష్కరించే బాధ్యతను గ్రామపంచాయతీలపై ఉంచింది. XI వ షెడ్యూల్ లో చేర్చిన 29 అంశాలకు సంబంధించిన జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాయోజిత పథకాలు/ కార్యక్రమాల సమర్ధవంతమైన అమలు కొరకు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయాలని కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఆదేశించింది. పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను ప్రజా భాగస్వామ్య విధానంలో సమగ్రంగా తయారు చేయాలి.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994 లోని షెడ్యూల్ I లో చెప్పబడిన 29 అంశాలతో పాటు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (SDGs) సాధనకు ఉద్దేశించిన లక్ష్యాలను స్థానిక అవసరాలతో ఏకీకృతం చేయడంలో స్థానిక ప్రభుత్వాల పాత్ర చాలా ముఖ్యమైనది. స్థానిక ప్రభుత్వాలు ఈ లక్ష్యాలను సులభంగా సాధించడానికి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 9 భాగాలుగా విభజించి, "మొత్తం ప్రభుత్వం – సమస్త సమాజం (Whole of Government and Whole of Society Approach)" అభివృద్ధి అనే లక్ష్యంతో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలి.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను "స్థానిక సమస్యలు – స్థానిక పరిష్కారాలు" అనే దృక్పథంతో, ప్రజల భాగస్వామ్యంతో, అందుబాటులో ఉన్న వనరులతో, ప్రజల అవసరాలు మరియు ఎంపిక చేసుకున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా పారదర్శకంగా తయారుచేయాలి. ప్రజా భాగస్వామ్య విధానంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడానికి "ప్రజా ప్రణాళికా ఉద్యమం" చాలా బలమైన వ్యూహంగా పని చేస్తుంది.

## II. వివిధ స్థాయిలలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు

ప్రజల భాగస్వామ్యం తో మాత్రమే వివిధ స్థాయిలలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలి .పంచాయతీలు అనగా గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ లు, మండల స్థాయిలో మండల ప్రజా పరిషత్తు లు మరియు జిల్లా స్థాయి లో జిల్లా ప్రజా పరిషత్తులు అని అర్ధం.

ఎ) **గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక:** (Gram Panchayat Development Plan – GPDP)

బి) **మండల ప్రజా పరిషత్ అభివృద్ధి ప్రణాళిక:** (Mandal Praja Parishad Development Plan) వీటినే బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ (Block Panchayat Development Plan-BPDP) అని కూడా అంటారు.

సి) **జిల్లా ప్రజా పరిషత్ అభివృద్ధి ప్రణాళిక:** (Zilla Praja Parishad Development Plan)వీటినే జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (District Panchayat Development Plan -DPDP)) అని కూడా అంటారు.

ఈ అభివృద్ధి ప్రణాళికలను ప్రజా ప్రణాళికా ఉద్యమం ద్వారా తయారు చెయ్యాలి. అయితే తొలి దశలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారుచేయబడతాయి. తదనుగుణంగా మండల, జిల్లా స్థాయిలలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుంది.

## III. ప్రజా ప్రణాళికా ఉద్యమం యొక్క లక్ష్యాలు: -

- రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర భాగస్వామ్య పద్ధతిలో GPDP, BPDP, DPDP లను సకాలంలో తయారు చేయడం
- భారత రాజ్యాంగం 73 వ సవరణ ద్వారా XI వ షెడ్యూల్ లో చెప్పబడిన 29 అంశాలకు సంబంధించిన రంగాలలో గత సంవత్సరాలలో గ్రామస్థాయిలో జరిగిన వాస్తవిక పురోగతి ఆధారంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల అమలు తీరును అంచనా వేయడం
- సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు నిర్దేశించిన 9 అంశాలలో (Themes) గ్రామపంచాయతీ సంకల్పం చేసుకున్న అంశం యొక్క లక్ష్యాలను సాధించే దిశగా 2024 -25 సంవత్సరానికి ప్రణాళికను తయారు చేయడం.
- ఈ ఉద్యమంలో గ్రామ సభలను నిర్మాణాత్మకంగా నిర్వహించి, అన్ని లైన్ డిపార్ట్మెంట్ల యొక్క ఫ్రంట్ లైన్ వర్కర్స్ తమ తమ శాఖలకు సంబంధించి గ్రామాలలో అందిస్తున్న పథకాలు/కార్యక్రమాల పురోగతిని తెలియ జేయడం.
- గ్రామసభను నిర్వహించడానికి ముందుగా గ్రామంలోని పిల్లలు మరియు మహిళల యొక్క సమస్యలు, అంశాలను కూడా ప్రణాళికలో చేర్చడానికి వీలుగా **బాల, మహిళా సభల**ను నిర్వహించడం.
- పేదరిక నిర్మూలన కొరకు మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన Village Prosperity Resilience Plan (VPRP) ని GPDP లో అంతర్భాగం చేయడం.
- గ్రామపంచాయతీ కార్యాలయంలోను, సమాచార బోర్డులలోనూ గ్రామపంచాయతీ పరిధిలో అమలు అవుతున్న అన్ని కార్యక్రమాలు, పథకాలు, మరియు ఆర్థిక ప్రయోజనాల సమాచారాన్ని ప్రజలకు తెలియ చేయడం.

## IV. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ కొరకు ఏర్పాట్లు:

1. నోడల్ అధికారుల నియామకం (రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో)

2. ఫెసిలిటేటర్ల (Facilitators) నియామకం
3. వివిధ శాఖల సిబ్బంది (Frontline Workers) నియామకం
4. పంచాయతీ ప్రొఫైల్ నవీకరించడం (Update) (జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో)
5. గ్రామ సభ షెడ్యూలింగ్
6. ఫంక్షనల్ కమిటీలను క్రియాశీలకం చేయడం
7. వివిధ స్థాయిలలో శిక్షణలు ఇవ్వడం
8. ప్లానింగ్ ఫెసిలిటేషన్ టీముల (PPFT) ఏర్పాటు
9. గ్రామ సభల నిర్వహణ – బాల సభ / మహిళా సభ / మొదటి గ్రామ సభ
10. గ్రామ సభ వివరాలను meetingonline.gov.in మరియు gpdp.nic.in నందు నమోదు చేయుట
11. ఆదాయ వనరుల అంచనాలు (Resource Envelope) తయారు చేసుకోవడం
    a. పంచాయతీ స్వంత ఆదాయం
    b. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు
    c. ఇతర ప్రాయోజిత కార్యక్రమాలు (Flagship Programmes)
12. ముసాయిదా (చిత్తు) పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ
13. రెండవ గ్రామ సభ నిర్వహించి ముసాయిదా ప్రణాళికపై చర్చించి ఆమోదం పొందుట
14. మండల స్థాయి బృందం (Team) చే గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ పరిశీలన – లోటుపాట్లను విశ్లేషించి, సరి చేసుకొనుట
15. గ్రామపంచాయతీ సమావేశంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ఆమోదం పొందుట
16. ఆమోదం పొందిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను e –గ్రామ స్వరాజ్ పోర్టల్ నందు నమోదు (upload) చేయుట.

**"The Greater the power of Panchayats, The better for the People"**

**–Mahatma Gandhi**

**పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీకి తుది గడువు**

**గ్రామపంచాయతీలు – 31.01.2024**

**మండల ప్రజా పరిషత్తులు – 29.02.2024**

**జిల్లా ప్రజా పరిషత్తులు – 31.03.2024**

## A. గ్రామపంచాయతీ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీలో ఆయా స్థాయి అధికారుల బాధ్యతలు

| వ. సం | కార్యకలాపం వివరం | బాధ్యతవహించవలసిన అధికారి | | | కాల పరిమితి |
|---|---|---|---|---|---|
| | | జిల్లా స్థాయి | మండల స్థాయి | గ్రామపంచాయతీ స్థాయి | |
| 1. | పంచాయతీ ప్రొఫైల్ నవీకరించడం | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | 29.12.2023 |
| 2. | గ్రామ సభ షెడ్యూలింగ్ | DPO | MPDO/EO (PR&RD) | -- | 28.12.2023 |
| 3. | స్టాండింగ్ & ఫంక్షనల్ కమిటీలను క్రియాశీలకం చేయడం | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | 02.01.2024 |
| 4. | వివిధ స్థాయిలలో శిక్షణలు ఇవ్వడం | DPO | DPO/ DLPO | EO (PR&RD) | 5 నుండి 18 జనవరి వరకూ |
| 5. | గ్రామపంచాయతీ ప్లానింగ్ ఫెసిలిటేషన్ టీం (GPPFT) ఏర్పాటు | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | 2 నుండి 5 జనవరి వరకూ |
| 6. | బాల సభ/ మహిళా సభల నిర్వహణ | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | 1 నుండి 4 జనవరి వరకూ |
| 7. | మొదటి గ్రామ సభ నిర్వహణ | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | 2 నుండి 5 జనవరి వరకూ |
| 8. | గ్రామ సభ వివరాలు: meetingonline.gov.in & gpdp.nic.in లో నమోదు | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | 3 నుండి 6 జనవరి వరకూ |
| 9. | ఆదాయ వనరుల అంచనాలు (Resource Envelope) | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | 17 నుండి 24 జనవరి వరకూ |
| 10. | ముసాయిదా (చిత్తు) పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | |
| 11. | రెండవ గ్రామ సభ నిర్వహణ | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | 25 నుండి 27 జనవరి వరకూ |
| 12. | మండల స్థాయి బృందం (Team) చే గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ పరిశీలన | DPO | Mandal Team – MPDO/ EO (PR&RD), AE (RWS), AE (PR), APO, NREGS, APM, SERP etc. | -- | 27 నుండి 28 జనవరి వరకూ |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 13. | గ్రామ పంచాయతీ సమావేశంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ఆమోదం | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | 28 నుండి 29 జనవరి వరకూ |
| 14. | e –గ్రామ స్వరాజ్ పోర్టల్ నందు నమోదు (upload) చేయుట. | DPO | DLPO/ EO (PR&RD) | పంచాయతీ కార్యదర్శి | 28 నుండి 31 జనవరి వరకూ |

## B. మండల/ జిల్లా పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల తయారీలో ఆయా స్థాయి అధికారుల బాధ్యతలు

| వ. సం | కార్యకలాపం వివరం | బాధ్యతవహించవలసిన అధికారి | | కాలపరిమితి |
|---|---|---|---|---|
| | | జిల్లా స్థాయి | మండల స్థాయి | |
| 1. | నోడల్ అధికారుల నియామకం | కలెక్టర్ | CEO | 29.12.2023 |
| 2. | ఫెసిలిటేటర్ల (Facilitators) నియామకం | CEO | MPDO | |
| 3. | వివిధ శాఖల సిబ్బంది (Frontline Workers) నియామకం | CEO | MPDO | |
| 4. | మండల/ జిల్లా పంచాయతీల ప్రొఫైల్ నవీకరించడం | CEO | MPDO | 29.12.2023 |
| 5. | స్టాండింగ్ & ఫంక్షనల్ కమిటీలను క్రియాశీలకం చేయడం | CEO | MPDO | 02.01.2024. |
| 6. | వివిధ స్థాయిలలో శిక్షణలు ఇవ్వడం | CPR&RD | CEO/ Dy.CEO | 5 నుండి 18 జనవరి వరకూ |
| 7. | మండల/ జిల్లా పంచాయతీ ప్లానింగ్ ఫెసిలిటేషన్ టీముల (PPFT) ఏర్పాటు | CEO | MPDO | 02.01.2024 |
| 8. | ఆదాయ వనరుల అంచనాలు (Resource Envelope) | CEO | MPDO | MPP – ఫిబ్రవరి మొదటి వారం<br>ZPP – మార్చి మొదటి వారం |
| 9. | ముసాయిదా (చిత్తు) మండల/ జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ | CEO | MPDO | MPP – ఫిబ్రవరి రెండవ వారం<br>ZPP – మార్చి రెండవ వారం |
| 10. | జిల్లా/ మండల ప్రజా పరిషత్ సమావేశంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ఆమోదం | CEO | MPDO | MPP – ఫిబ్రవరి మూడవ వారం<br>ZPP – మార్చి మూడవ వారం |
| 11. | e –గ్రామ స్వరాజ్ పోర్టల్ నందు నమోదు (upload) చేయుట. | CEO | MPDO | ఫిబ్రవరి/ మార్చి ఆఖరి వారం |

## V. పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీలో కొన్ని ముఖ్యాంశాలు:

### A1. గ్రామపంచాయతీ ఫంక్షనల్ కమిటీలు (కార్యాచరణ కమిటీలు) – పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు:

ఆంధ్ర ప్రదేశ పంచాయతీ రాజ్ చట్టం, 1994 లోని సెక్షన్ 40 మరియు జి.ఓ.ఎం.ఎస్.నెం. 174 PR&RD, తేదీ. 04.06.2013 ప్రకారం గ్రామపంచాయతీకి సాధారణ ఎన్నికలు జరిగిన ప్రతి సారీ, కొత్తగా పాలకవర్గం ఏర్పాటైన తర్వాత, ఈ దిగువ తెల్పిన 5 ఫంక్షనల్ కమిటీలను ప్రతి గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలి. ఏ కమిటీలో ఎవరు సభ్యులుగా ఉంటారనే విషయాన్నిఈ జి.ఓ లోని నియమ నిబంధనల మేరకు గ్రామపంచాయతీ సమావేశంలో చర్చించి, ఆమోదించాలి. గ్రామపంచాయతీ ఆమోదించిన మేరకు పంచాయతీ కార్యదర్శి ఫంక్షనల్ కమిటీలను ఏర్పాటు చేస్తూ, ఉత్తర్వులను జారీ చేయాలి. కార్యాచరణ కమిటీలు ఇంకనూ ఏర్పాటు చెయ్యని గ్రామపంచాతీలలో వెంటనే ఈ కమిటీలను ఏర్పాటు చెయ్యాలి.

- **సహజ వనరుల కార్యాచరణ కమిటీ** – ఈ కమిటీ వ్యవసాయం, తోటల పెంపకం పశు పోషణ, చేపల పెంపకం మరియు నీటి వనరులు మొదలైన సహజ వనరులకు సంబంధించిన అభివృద్ధి, పరిరక్షణ అంశాలపై పని చేస్తుంది.
- **మానవ వనరుల కార్యాచరణ కమిటీ** – ఈ కమిటీ విద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమం మరియు వాటికీ సంబంధించిన ఇతర విషయాలన్నింటితో సహా మానవ వనరుల అభివృద్ధి కోసం పని చేస్తుంది.
- **ఉపాధి కల్పన, స్వయం సహాయక బృందాల కార్యాచరణ కమిటీ** – ఈ కమిటీ స్వయం సహాక బృందాల ఏర్పాటు, జీవనోపాధుల కల్పనకు గల అవకాశాలు, జీవనోపాధుల ఏర్పాటు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పన వంటి అంశాలు లక్ష్యంగా పని చేస్తుంది.
- **ఆర్ధిక, ప్రణాళిక కార్యాచరణ కమిటీ** – ఈ కమిటీ గ్రామపంచాయతీకి ఆయా మార్గాల ద్వారా లభించే ఆదాయం, గ్రామపంచాయతీ ఆదాయాన్ని ఇంకా పెంచుకోవటానికి గల అవకాశాలు, బైలాల తయారీ మరియు లభించిన ఆదాయాన్ని ఆయా రంగాల వారీగా ఖర్చు చేయటానికి అవసరమైన బడ్జెట్ తయారీ వంటి అంశాలపై పని చేస్తుంది. అంతేకాకుండా ప్రణాళికా లక్ష్యాలను సాధించటానికి కావలసిన ఆర్ధిక వనరులను సమకూర్చటంలో ఈ కమిటీ కీలకమైన పాత్ర పోషిస్తుంది.
- **పనులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కమిటీ** – ఈ కమిటీ గ్రామపంచాయతీ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించటానికి చేయవలసిన పనులను గుర్తించి, వాటిని అమలు చేస్తుంది. కాబట్టీ ఈ కమిటీ గ్రామాభివృద్ధికి ప్రణాళికను తయారు చేయాలి. ఈ కమిటీ అభివృద్ధి ప్రణాళికను తయారు చేయాలంటీ మిగిలిన నాలుగు కమిటీలు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలి. మిగతా నాలుగు కమిటీలు చేపట్టవలసిన పనులను అమలు చేయటంలో ఈ కమిటీయే ప్రధాన పాత్ర పోషిస్తుంది.

గ్రామపంచాయతీ నిర్వహించవలసిన వివిధ కార్యక్రమాలను సులభంగా అమలు చేయుటకు కార్యాచరణ కమిటీలు ఉపయోగపడతాయి. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను సక్రమంగా, సంపూర్ణంగా తయారు చేయాలంటే పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీలో ఈ కమిటీల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలి.

## కార్యాచరణ (ఫంక్షనల్) కమిటీలు – గ్రామ స్థాయి సిబ్బంది – సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు – 9 అంశాలు (థీములు)

| వ.నం | ఫంక్షనల్ కమిటీ నెం | సంబంధిత అంశాలు | సంబంధిత గ్రామ పంచాయతీ ఉద్యోగి | తొమ్మిది అంశాలలో (థీమ్) సంబంధిత అంశం( థీమ్) |
|---|---|---|---|---|
| 1. | I | వ్యవసాయం, తోటల పెంపకం, పశు పోషణ, చేపల పెంపకం మరియు నీటి వనరులు | గ్రామ వ్యవసాయ/ ఉద్యానవన/ సెరికల్చర్ సహాయకులు, గ్రామ పశు సంవర్ధన సహాయకులు, గ్రామ మత్స్య పరిశ్రమ సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ (MGNREGS), గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్ | సమృద్ధిగా నీరు ఉన్న గ్రామం (4) |
| 2. | II | విద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమం మరియు వాటికీ సంబంధించిన ఇతర విషయాలన్నింటితో సహా | సంక్షేమ & విద్యా సహాయకులు<br>మహిళా సంరక్షణ కార్యదర్శి<br>ANM/ ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు | ఆరోగ్యకరమైన గ్రామం (2)<br>బాలల స్నేహ పూర్వక గ్రామం (3)<br>పరిశుభ్ర మరియు హరిత గ్రామం (5)<br>మహిళల స్నేహ పూర్వక గ్రామం (9) |
| 3. | III | స్వయం సహాక బృందాల ఏర్పాటు, జీవనోపాధుల కల్పనకు గల అవకాశాలు, జీవనోపాధుల ఏర్పాటు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పన | సంక్షేమ & విద్యా సహాయకులు, VO లీడర్లు, VOA, గ్రామ రెవెన్యూ అధికారి, ఫీల్డ్ అసిస్టెంట్ (MGNREGS), గ్రామ వ్యవసాయ/ ఉద్యానవన /సెరికల్చర్ సహాయకులు, గ్రామ పశు సంవర్ధన సహాయకులు, గ్రామ మత్స్య పరిశ్రమ సహాయకులు | సామాజిక న్యాయం మరియు సామాజిక భద్రత కలిగిన గ్రామం (7)<br>మహిళల స్నేహ పూర్వక గ్రామం (9) |

| | | | | |
|---|---|---|---|---|
| 4. | IV | గ్రామపంచాయతీకి ఆయా మార్గాల ద్వారా లభించే ఆదాయం, గ్రామపంచాయతీ ఆదాయాన్ని ఇంకా పెంచుకోవటానికి గల అవకాశాలు, బైలాల తయారీ మరియు లభించిన ఆదాయాన్ని ఆయా రంగాల వారీగా ఖర్చు చేయటానికి అవసరమైన బడ్జెట్ తయారీ | పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ | సుపరిపాలన కలిగిన గ్రామం (8) |
| 5. | V | గ్రామపంచాయతీ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించటానికి చేయవలసిన పనులను గుర్తించి, వాటిని అమలు | పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ | స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామం (6) |



## A2. మండల ప్రజా పరిషత్ ఫంక్షనల్ కమిటీలు (కార్యాచరణ కమిటీలు):

మండల ప్రజా పరిషత్తులకు ఎన్నికలు నిర్వహించబడిన ప్రతిసారీ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య. 148, PR&RD తేదీ. 24.04.2008 లోని నిబంధనల ప్రకారం క్రొత్తగా ఈ కార్యాచరణ కమిటీలను ఏర్పాటు చేయాలి. కార్యాచరణ కమిటీల సమావేశాలు ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించాలి కనుక మండల ప్రజా పరిషత్తుల మొదటి సమావేశం తేదీ నుండి రెండు నెలల లోపల ఈ కార్యాచరణ కమిటీలను ఏర్పాటు చేయాలి. కమిటీల నిర్మాణానికి సంబంధించిన నియమాల ప్రకారం ఆయా కార్యాచరణ కమిటీలకు సభ్యులను మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశంలో నిర్ణయించాలి. తీర్మానంలో నిర్ణయించబడిన ప్రకారం ఆయా సభ్యులకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కమిటీల ఏర్పాటు ఉత్తర్వులను జారీ చేయాలి.

1. **సహజ వనరుల యాజమాన్య కార్యాచరణ కమిటీ –** ఈ కమిటీ వ్యవసాయం, పశు పోషణ, మత్స్య పరిశ్రమ, త్రాగునీరు, వాటర్ షెడ్లు మొదలైన అంశాలపై పని చేస్తుంది.
2. **మౌలికసదుపాయాల కార్యాచరణ కమిటీ –** ఈ కమిటీ రోడ్లు, కల్వర్టులు, మురుగు కాలువలు మొదలైన అంశాలపై పని చేస్తుంది.
3. **మానవ వనరుల యాజమాన్య కార్యాచరణ కమిటీ –** ఈ కమిటీ విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలు, మహిళా మరియు శిశువులు, వికలాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమం మొదలైన అంశాలపై పని చేస్తుంది.

మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి ప్రణాళికలు (BPDP) తయారుచేసి, అమలు చేయడంలో మండల ప్రజా పరిషత్తు బాధ్యతలను పంచుకోవడంలో ఈ (3) కార్యాచరణ కమిటీలు బాధ్యతా తీసుకోవాలి.

## A3. జిల్లా ప్రజా పరిషత్ స్టాండింగ్ కమిటీలు:

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం –1994 సెక్షన్ 187 మరియు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 238, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి మరియు సహాయం ( మండలం –3) శాఖ, తేది: 20.04.1995ని అనుసరించి, జిల్లా ప్రజా పరిషత్తు నకు ఈ దిగువ నుదహరించిన విధముగా ఒకటి(1) నుండి ఏడు (7) స్థాయీ సంఘములకు జిల్లా ప్రజా పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గముల సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, కో – ఆప్టెడ్ సభ్యులు మరియు పార్లమెంట్ సభ్యులు నుండి ఎన్నిక ద్వారా ఆయా స్థాయీ సంఘముల సభ్యులను ఎన్నుకొని స్థాయీ సంఘములను ఏర్పాటు చేసుకోవలసి యున్నది.

ఈ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని జిల్లా ప్రజా పరిషత్తులలో 7 స్టాండింగ్ కమిటీలు ఇప్పటికే ఏర్పాటు చేయబడ్డాయి.

1. ప్రణాళిక మరియు ఆర్థిక స్థాయీ సంఘము – జిల్లా ప్రణాళిక, బడ్జెట్, పన్నుల విధింపు, ఆర్థిక మరియు ఇతర కమిటీలకు పనులకు సంబంధించి సమన్వయం
2. గ్రామీణాభివృద్ధి స్థాయీ సంఘము –పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి, గృహ నిర్మాణం, సహకారం, చిన్న

| | |
|---|---|
| | మొత్తాల పొదుపు, గ్రామీణ, కుటీర, చిన్న తరహా పరిశ్రమలతో సహా అన్ని పరిశ్రమలు, ట్రస్టులు మరియు గణాంకాలు. |
| 3. వ్యవసాయ స్థాయీ సంఘము | – వ్యవసాయం, పశు పోషణ, సామాజిక అడవులు, చేపల పెంపకం, పట్టు పరిశ్రమ, భూమి అభివృద్ధి & పరిరక్షణ |
| 4. విద్య మరియు ఆరోగ్య సేవల స్థాయీ సంఘము | –సామాజిక విద్యతో సహా విద్య, వైద్య సేవలు, ప్రజారోగ్యం మరియు డ్రైనేజీలతో సహా పారిశుద్ధ్యం ,తీవ్ర అత్యయిక పరిస్థితులలో ఆపద నివారణ |
| 5. మహిళా సంక్షేమం స్థాయీ సంఘము | – మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమం |
| 6. సామాజిక సంక్షేమం స్థాయీ సంఘము | – షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలు, వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు సాంస్కృతిక వ్యవహారాలు |
| 7. పనుల స్థాయీ సంఘము | – కమ్యూనికేషన్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ మరియు ఇరిగేషన్. |

జిల్లా ప్రజా పరిషత్తు అభివృద్ధి ప్రణాళికలు (DPDP) తయారుచేసి, అమలు చేయడంలో జిల్లా ప్రజా పరిషత్తు బాధ్యతలను పంచుకోవడంలో ఈ (7) స్టాండింగ్ కమిటీలు బాధ్యతా తీసుకోవాలి.

## B. గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యలు:

స్థానిక ప్రభుత్వాలుగా పంచాయతీలు తయారు చేసే ప్రణాళికలకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నందున, ప్రణాళికల తయారీలో భాగంగా నిర్వహించే గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించడానికి ఈ క్రింద తెల్పిన చర్యలను తప్పనిసరిగా తీసుకోవాలి. ఏ సందర్భంలో గ్రామ సభను నిర్వహించినా, అది విజయవంతం కావడానికి, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి ఈచర్యలు సహాయ పడతాయి.


- గ్రామపంచాయతీ పరిధిలో నమోదైన ఓటర్లు అందరూ కలిసి "గ్రామసభ" గా పరిగణించబడతారు.
- గ్రామ సభ నిర్వహించే తేదీకి కనీసం ఒక వారం రోజుల ముందు గ్రామంలోని గ్రామ సభ సభ్యులందరికీ నోటీసులు అందేలా చూడాలి.
- గ్రామ సభ నోటీసులో తేదీ, సమయం, ప్రదేశం మరియు అజెండా తప్పనిసరిగా ఉండాలి.
- గ్రామ సభ అజెండాను ప్రజలకు అర్ధమయ్యే సాధారణ భాషలో, సులభంగా అర్ధమయ్యేలా వ్రాయాలి.
- గ్రామ సభ నోటీసు గురించి విస్తృతంగా దండోరా వేయించాలి.
- గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, గ్రామ ఐక్య సంఘాలు, క్లస్టర్ లెవల్ ఫెడరేషన్ కార్యాలయాలలో, మరియు స్థానిక మార్కెట్ ప్రదేశాలలో నోటీసు అంటించాలి.
- SHG మహిళలు తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారుల సమన్వయంతో కలిసి నిర్ణయించుకోవాలి.

**ముఖ్య గమనిక:** MoPR సూచనల మేరకు గ్రామ సభకు ప్రతి కుటుంబం నుండి ఒక సభ్యుడు / సభ్యురాలు తప్పక హాజరగునట్లు చర్యలు తీసుకోవాలి. గ్రామపంచాయతీ ఓటర్లలో కనీసం 10% సభ్యులు (ఓటర్లు) తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి మరియు వారి హాజరును సంబంధిత రిజిష్టరులో జాగ్రత్తగా తీసుకోవాలి.

**గ్రామ సభ అజెండాలో తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు:**

- ✓ గ్రామపంచాయతీ వార్షిక జమా, ఖర్చుల స్టేట్మెంట్
- ✓ గత సంవత్సర ఆడిట్ నివేదిక మరియు గ్రామపంచాయతీ ఇచ్చిన సమాధానాలు
- ✓ రాబోయే ఆర్థిక సంవత్సరానికి గ్రామపంచాయతీ బడ్జెట్
- ✓ గత సంవత్సరంలో గ్రామపంచాయతీలో అమలైన అభివృద్ధి కార్యక్రమాలు
- ✓ గ్రామపంచాయతీకి లభించే వివిధ ఆదాయ వనరులతో ప్రస్తుత సంవత్సరంలో చేపట్టటానికి ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలు
- ✓ VPRP ద్వారా గ్రామైక్య సంఘాలు ఇచ్చిన ప్రతిపాదనలు
- ✓ ఫంక్షనల్ కమిటీల నివేదికలు
- ✓ బాల సభ, మహిళా సభలలో వచ్చిన ప్రతి పాదనలు
- ✓ ప్రణాళికలు మరియు కార్యక్రమాలకు ఉపయోగించిన నిధుల వివరాలు.

## VI. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ విధానం (Step Wise):



**స్టెప్: 1: గ్రామ పంచాయతీ ప్లానింగ్ ఫెసిలిటేషన్ టీం (GPPFT) ఏర్పాటు:** ప్రతి గ్రామపంచాయతీ, పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయడానికి 5 ఫంక్షనల్ కమిటీల సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శితో కూడిన గ్రామపంచాయతీ ప్లానింగ్ ఫెసిలిటేషన్ టీమును ఏర్పాటు చేసుకోవాలి. ఈ టీము గ్రామంలోని అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ ప్రణాళిక తయారీని సులభతరం చేయాలి. ప్రణాళిక తయారీకి కావలసిన సుహృద్భావ వాతావరణాన్ని సృష్టించడంలో ఈ కమిటీ సహకార, సమన్వయాలతో చాలా కీలకంగా పని చేయవలసి ఉంటుంది. ఈ టీమును గతంలోనే ఏర్పాటు చేసి ఉంటె అదే టీమును కొనసాగించవచ్చు. ఒకవేళ గతంలో ఏర్పాటు చేయనట్లైతే ఇప్పుడు ఈ GPPFT ని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి.

**స్టెప్: 2: గత GPDP యొక్క అమలు నివేదిక తయారీ:** ప్రతి గ్రామపంచాయతీ గత సంవత్సరం తయారు చేసుకున్న GPDP ని పరిశీలించి, అందులో నుంచి పూర్తి చేసిన పనులు, ఇంకనూ కొనసాగుతున్న పనులు మరియు అసలు చేపట్టని పనుల వివరాల జాబితాలను తయారు చేయాలి. ఇంకనూ చేపట్టని పనులను అసలు చేపట్టకపోవడానికి గల కారణాలను నమోదు చేస్తూ నివేదికను తయారు చేయాలి. అదే విధంగా గ్రామపంచాయతీ యొక్క జమా–ఖర్చుల వివరాల పట్టికను కూడా సిద్ధం చేసుకోవాలి. అదే విధంగా గ్రామంలో ఉన్న గతంలో ఉన్న పరిస్థితులు, ప్రస్తుతం వచ్చిన మార్పు వంటి విషయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటూ అభివృద్ధి నివేదికను తయారు చేయాలి. గత సంవత్సరం ఎంచుకున్న లక్ష్యానికి, సాధించిన ప్రగతికి మధ్యనున్న తేడాను స్పష్టంగా తెలియచేయాలి.

**స్టెప్: 3: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల థీముల ఎంపిక:** గత సంవత్సరం సాధించిన ప్రగతి ఆధారంగా ప్రతి గ్రామపంచాయతీ ఈ దిగువ తెల్పిన 9 థీములుగా విభజించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి, గ్రామపంచాయతీ ఏదైనా ఒక థీమును కొత్తగా ఎంపిక చేసుకోవచ్చు లేదా గత సంవత్సరం ఎంపిక చేసుకున్న థీమునే కొనసాగించవచ్చు. పాత థీమును కొనసాగించినా లేదా కొత్త థీమును ఎంపిక చేసుకున్నా గ్రామ సభలో తప్పనిసరిగా తీర్మానం చేయాలి. గ్రామ సభ తీర్మానంతో సహా ఎంపిక చేసుకున్న థీము వివరాలను meetingonline.gov.in నందు నమోదు చేసి, సంకల్పం వివరాలను పూర్తిచేయాలి.

థీమ్ 1: పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధుల గ్రామం

థీమ్ 2: ఆరోగ్యకరమైన గ్రామం

థీమ్ 3: బాలల స్నేహపూర్వక గ్రామం

థీమ్ 4: సమృద్ధిగా నీరు ఉన్న గ్రామం

థీమ్ 5: పరిశుభ్ర మరియు హరిత గ్రామం

థీమ్ 6: స్వయం సమృద్ధిగా మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామం

థీమ్ 7: సామాజిక న్యాయం మరియు సామాజిక భద్రత కలిగిన గ్రామం

థీమ్ 8: సుపరిపాలన కలిగిన గ్రామం

థీమ్ 9: మహిళల స్నేహపూర్వక గ్రామం

**సమాచార సేకరణ:** పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల తయారీలో ఈ దిగువ తెల్పిన వెబ్ సైట్స్/ డాక్యుమెంట్లలో పొందుపరచిన సమాచారాన్ని తప్పనిసరిగా ప్రతి పంచాయతీ సేకరించి పెట్టుకోవాలి.

- ✓ మిషన్ అంత్యోదయ సమాచారం
- ✓ పంచాయతీ అభివృద్ధి సూచీ (Panchayat Development Index– PDI)
- ✓ గ్రామ సౌభాగ్య పునరుద్ధరణ ప్రణాళిక (Village Prosperity Resilience Plan – VPRP)
- ✓ ఇతర స్థానిక సమాచారానికి సంబంధించిన డాక్యుమెంట్లు

**స్టెప్: 4: బాల సభ మరియు మహిళా సభ నిర్వహణ:** పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయటానికి ముందుగా అన్ని వర్గాలకు సంబంధించిన అవసరాలు, సమస్యలు తెలుసుకోవటానికి వీలుగా ప్రతి గ్రామపంచాయతీలో బాల మరియు మహిళా సభలను నిర్వహించాలి.

- **బాల సభ నిర్వహణ:** ఈ సభను నిర్వహించటానికి గ్రామంలో ఉన్న స్కూలు హెడ్ మాస్టర్ తో సంప్రదించి, స్కూల్ లీడర్/బాలమిత్ర అధ్యక్షతన బాల సభను నిర్వహించాలి. బాల సభలో ప్రత్యేకంగా పిల్లలు ఎదుర్కొంటున్న ఆయా సమస్యలను చర్చించేలా చూడాలి. ఆ సభలో పిల్లలందరూ కలిసి చర్చించి, ఆమోదించుకున్న అవసరాలు మరియు సమస్యలను రికార్డు చేసి, గ్రామ సభ అజెండా ద్వారా గ్రామ సభ ముందుంచాలి.
- **మహిళా సభ నిర్వహణ:** గ్రామంలో ఉన్న గ్రామైక్య సంఘాల లీడర్లతో సంప్రదించి, సదరు లీడర్ల అధ్యక్షతన మహిళా సభను నిర్వహించాలి. మహిళా సభలో ప్రత్యేకంగా మహిళలు ఎదుర్కొంటున్న ఆయా సమస్యలను చర్చించేలా చూడాలి. ఆ సభలో మహిళలందరూ కలిసి చర్చించి, ఆమోదించుకున్న అవసరాలు మరియు సమస్యలను రికార్డు చేసి, గ్రామ సభ అజెండా ద్వారా గ్రామ సభ ముందుంచాలి. ఈ సభలో గుర్తించిన ఆయా పథకాల లబ్దిదారులు, అవసరాలు మరియు సమస్యలనే VPRP ప్రణాళికలోని నాలుగు భాగాలలో సంబంధిత భాగాలలో పొందుపరచి, VPRP తయారుచేసేలా చూడవచ్చు. ఈ VPRP ప్రణాళికను పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో తప్పనిసరిగా అంతర్భాగం చేయాలి.

**బాల, మహిళా సభల నిర్వహణకు సంబంధించిన రికార్డును ప్రతి గ్రామపంచాయతీ తప్పనిసరిగా నిర్వహించాలి.**

**స్టెప్: 5: మొదటి గ్రామ సభ నిర్వహణ**: మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఇచ్చిన గ్రామ సభల షెడ్యూల్ ప్రకారం గ్రమపంచాయతీలో గ్రామ సభను నిర్వహించాలి. ఈ సభకు ప్రజలతో పాటు GPPFT సభ్యులందరూ హాజరు కావాలి. GPPFT సభ్యులు ప్రజలకు అభివృద్ధి ప్రణాళికల యొక్క ప్రాధాన్యతను తెలియచేయాలి. ప్రజలు ఈ ప్రక్రియలో భాగస్వాములైతే వచ్చే లాభాలను వివరించాలి. పంచాయతీ కార్యదర్శి అప్పటికే సిద్ధం చేసుకున్న గత ప్రణాళికపై ప్రగతి నివేదికను చదివి వినిపించాలి. ప్రణాళిక అమలులో ఎదుర్కొంటున్న సమస్యలను స్పష్టంగా వివరించాలి. అందరూ కలిసి సమస్యలకు పరిష్కారాలను కనుక్కోవాలి. అదేవిధంగా రంగాల వారీగా ప్రణాళికలో చేపట్టవలసిన పనులను కూడా గుర్తించాలి.

గ్రామ సభ నిర్వహించేటప్పుడు పంచాయతీ కార్యదర్శి గ్రామ సభ మినిట్సును సక్రమంగా రికార్డు చేయాలి. అలా రికార్డు చేసేటప్పుడు ఈ దిగువ అంశాలు తప్పనిసరిగా ఉండాలి.

✓ గ్రామ సభకు హాజరైన సభ్యుల సంఖ్య

✓ అజెండా

✓ చర్చకు వచ్చిన అంశాలు


✓ చర్చించి, ఆమోదించిన అంశాలు / కార్యకలాపాలు

✓ చర్చించినప్పటికీ, ఆమోదించని అంశాలు / కార్యకలాపాలు మొదలైనవి.

గ్రామ సభ జరుగుతూ ఉండగా జియో ట్యాగ్ చేసిన ఫోటోలు, వీడియోలు తీసుకోవడానికి పంచాయతీ కార్యదర్శి తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. అంటే సిబ్బందిలో ఎవరో ఒకరికి ఆ బాధ్యతను అప్పగించాలి. ఫోటోలు, వీడియోల నాణ్యత హై రిజల్యూషన్ లో ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఫోటోపై గ్రామ సభ నిర్వహిస్తున్న తేదీ, మరియు సమయం నమోదయ్యేలా సౌకర్యం ఉన్న ఫోన్లతోనే ఫోటోలు వీడియోలు తీసేలా జాగ్రత్త వహించాలి.

**స్టెప్: 6: గ్రామ సభ సమాచారాన్ని మొబైల్ యాప్ లో నమోదు చేయుట:** గ్రామ సభ జరుగుతున్న సమయంలో GS నిర్ణయ మొబైల్ యాప్ నందు ఫోటోలు, వీడియోలు అప్ లోడ్ చేయాలి. గ్రామ సభ అయిపోయాక gpdp.nic.in వెబ్ సైట్ నందు ఫెసిలిటేటర్ ఫీడ్ బ్యాక్ తో పాటు, బాల, మహిళా సభలతో పాటు మొదటి గ్రామ సభ నిర్వహించిన వివరాలను మరియు గ్రామ సభ మినిట్స్ ను అప్ లోడ్ చేయాలి.

a) *Vibrant Gram Sabha – (meetingonline.gov.in) పోర్టల్:*




లైవ్ పోర్టల్ URL: https://meetingonline.gov.in/

**ఈ పోర్టల్ నందు ఈ దిగువ తెల్పిన ఫారాలను గ్రామపంచాయతీ వినియోగదారు లాగిన్‌లో నమోదు చేయాలి**

➢ కమిటీ సభ్యుల వివరాలు

➢ గ్రామపంచాయతీ ప్రతిపాదిత వార్షిక క్యాలెండర్

- గ్రామపంచాయతీ చేపట్టిన IEC కార్యకలాపాల వివరాలు
- గ్రామపంచాయతీ చేపట్టిన ప్రజా సమీకరణ ప్రయత్నాల వివరాలు
- గ్రామ సభ హాజరు
- గ్రామ సభ మినిట్స్


**GPDP Action Plan** నమోదు చేయడానికి ముందే ప్రతి గ్రామపంచాయతి తప్పని సరిగా పైన చెప్పిన అంశాలను సంబంధిత గ్రామ పంచాయతీ లాగిన్ ద్వారా నమోదు చేయాలి.

b) *GPDP )https://gpdp.nic.in/( పోర్టల్:*


ఈ పోర్టల్ నందు పంచాయతీ కార్యదర్శి గ్రామ సభ అయిపోయిన తరువాత Facilitatorగా తన లాగిన్ లో ఈ క్రింది అంశాలను నమోదు చేయాలి.

- గ్రామ సభ జరిపిన ఫోటోను అప్లోడ్ చేయాలి .
- గ్రామ సభ నందు ఆమోదించిన Approved GPDP Action Plan వివరాలు మరియు ఆయా ప్రభుత్వ పథకాల వివరాలు గ్రామ ప్రజలందరికి తెలిసేలా ఏర్పాటు చేసి, జియో ట్యాగ్ చేసిన పబ్లిక్ ఇన్ఫర్మేషన్ బోర్డు ని అప్లోడ్ చేయాలి .


**పబ్లిక్ ఇన్ఫర్మేషన్ బోర్డు నమూనా**:





- **GPDP Action Plan** కొరకు ఏదైనా వర్క్ షాప్ నిర్వహించినట్లైతే, వాటి తాలూకా ఫోటోలను కూడా ఈ క్రింది స్క్రీన్ షాట్స్ లో చూపించినట్లు అప్లోడ్ చేయాలి.




- **ఫెసిలిటేటర్ ఫీడ్ బ్యాక్** ను ఈ క్రింద తెల్పిన స్క్రీన్ షాట్ లో చూపిన విధంగా అప్లోడ్ చేయడానికి ముందు నిర్వహించిన మహిళా సభ మరియు బాల సభల తేదిలను కూడా నమోదు చేయాలి. SHGలు లేవనెత్తిన Poverty Issuesమరియు VPRP ప్లాన్ యొక్క సైన్డ్ కాపీని నమోదు (Upload) చేయాలి. గ్రామ సభ హాజరును కూడా నమోదు చేయాలి.




- ఈ క్రింద స్క్రీన్ లో చూపిన విధంగా Vibrant Gram Sabha– (meetingonline.gov.in) వెబ్ సైట్ లో AKAM Celebrations ఆప్షన్లో SDG Covered దగ్గర గ్రామపంచాయతీ ఎంపిక చేసుకున్న థీమ్స్ ను నమోదు చేయాలి.




**స్టెప్: 7: రిసోర్స్ ఎన్వలప్ లేదా ఆర్థిక వనరులు:** గ్రామపంచాయతీ అభివృద్ధిక ప్రణాళికలో చేర్చటానికి నిర్ణయించిన పనులను గుర్తించిన తర్వాత, ఆ పనులను అమలు చేయటానికి అవసరమైన రిసోర్స్ ఎన్వలప్ లేదా ఆర్థిక వనరుల వివరాలను తయారు చేసుకోవాలి. ఈ ఎన్వలప్ లో దిగువ తెల్పిన నిధులు ఉండవచ్చు:

- ☞ గ్రామ పంచాయతీకి అన్ని మార్గాల ద్వారా లభించే స్వంత ఆదాయం (OSR)
- ☞ 15 వ ఆర్థిక సంఘం నిధులు
- ☞ MGNREGS లేబర్ బడ్జెట్
- ☞ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లభించే నిధులు
- ☞ రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా లభించే నిధులు
- ☞ ఆయ శాఖల ద్వారా లభించే నిధులు (Flagship Programmes)

**ముఖ్యమైన ప్రాయోజిత (Flagship Programmes) కార్యక్రమాల జాబితా**

| S. No | Flagship scheme | ప్రాయోజిత కార్యక్రమం |
|---|---|---|
| 1 | Antodaya Anna Yojana | అంత్యోదయ అన్న యోజన |
| 2 | Ayushman Bharat | ఆయుష్మాన్ భారత్ |
| 3 | Beti bachavo Beti padavo | బేటి బచావో బేటి బడావో |
| 4 | Deendayal Upadhya Gram Jyoti Yojana (DDUGJY) | దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన |
| 5 | Deendayal Upadhya Grameen Kaushalya Yojana (DDUGKY) | దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన |
| 6 | Deendayal Antyodaya Yojana- National Rural Livelihoods Mission | దీన్ దయాళ్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ |

| | | |
|---|---|---|
| 7 | Integrated Child Development services/ Poshan Abhiyan | సమగ్ర శిశు అభివృద్ధి సేవలు / పోషణ్ అభియాన్ |
| 8 | Jal Jeevan Mission | జల జీవన్ మిషన్ |
| 9 | Janani Suraksha Yojna | జనని సురక్ష యోజన |
| 10 | Mahatma Gandhi National Rural Employment Guarantee scheme | మాహత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకం (MGNREGS) |
| 11 | Matsaya Yojana | మత్స్య యోజన |
| 12 | Mid-day meal scheme (MDM) | మధ్యాహ్న భోజన పధకం |
| 13 | National Rural Health Mission (NRHM) | జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ |
| 14 | National Social Assistance Programme (NSAP) | జాతీయ సాంఘీక సహాయ కార్యక్రమం |
| 15 | Pashudhan Scheme | పశు ధన పథకం |
| 16 | Pradhan Mantri Awas Yojan Gramin PMAY(G) | ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) |
| 17 | Pradhan Mantri Fasal Bima Yojana (PMFBY) | ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన |
| 18 | Pradhan Mantri Gram Sadak Yojana (PMGSY) | ప్రధాన గ్రామ సడక్ యోజన |
| 19 | Pradhan Mantri Krushi Sinchayi yojana (PMKSY) | ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన |
| 20 | Pradhan Mantri Matru Vandana Yojna | ప్రధాన మంత్రి మాతృ వందన యోజన |
| 21 | Pradhan Mantri Ujjwala Yojana | ప్రధాన మంత్రి ఉజ్వల యోజన |
| 26 | Rashtriya Krishi Vikas Yojana (RKVY) | రాష్ట్రీయ కృషి వికాస్ యోజన |
| 27 | Samagra Shiksha Abhiyan | సమగ్ర శిక్షా అభియాన్ |
| 28 | Shyama Prasad Mukherji Rurban Mission (SPMRM) | శ్యాం ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ |
| 29 | Swachh Bharat Mission (G)- SBM (G) | స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) |
| 30 | Soil Health Card (SHC) | భూసార పరీక్ష కార్డులు |

**స్టెప్: 8: చిత్తు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ:** ప్రతి గ్రామపంచాయతీ చిత్తు ప్రణాళికను తయారుచేసేటప్పుడు ఈ దిగువ తెల్పిన విషయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి.

- ☞ గత సంవత్సరం ప్రణాళికలో పూర్తి చేయకుండా మిగిలిపోయిన పనులలో ముఖ్యమైనవి
- ☞ VPRP ప్లాను
- ☞ MGNREGS లేబర్ బడ్జెట్
- ☞ మహిళా సభలో ఆమోదించిన అంశాలు

- ☞ బాల సభలో ఆమోదించిన అంశాలు
- ☞ మొదటి గ్రామ సభలో ఆమోదించిన అంశాలు
- ☞ GPPFT సభ్యులు మరియు ఆయా శాఖల సిబ్బంది సూచించిన ఇతర ముఖ్యమైన పనులు
- ☞ ఒక గ్రామపంచాయతీలో అమలు చేయబడుతున్న అన్ని ప్రాయోజిత (ఫ్లాగ్ షిప్ ) కార్యక్రమాలు ఆ గ్రామ పంచాయతీ GPDP లో భాగం కావాలి.
- ☞ ఖర్చు లేకుండా చేయగలిగిన పనులు (కాస్ట్ లెస్ పనులు)
- ☞ తక్కువ ఖర్చు తో చేయగలిగిన పనులు (లో కాస్ట్ పనులు)

**ముఖ్య గమనిక: ప్రతి గ్రామపంచాయతీ తయారుచేసే గ్రామపంచాయతి అభివృద్ధి ప్రణాళికలో గ్రామపంచాయతీ ఎంపిక చేసుకుని, సంకల్పం చేసిన థీము క్రింద కనిపించే మొత్తం పనులలో తప్పనిసరిగా 25% పనులు ఉండాలి. ఈ 25% పనులలో డబ్బుతో కూడిన మరియు డబ్బు అవసరం లేని పనులను కూడా చేర్చవచ్చు.**

## స్టెప్: 9: ప్రణాళికా పనులు – నిధుల కేటాయింపు నియమాలు:

ప్రతి గ్రామపంచాయతీ స్టెప్ 7 ప్రకారం తయారు చేసుకున్న రిసోర్స్ ఎన్వలప్ లోని నిధులను సంబంధిత నియమ నిబంధనల ప్రకారం కేటాయించాలి. అయితే కేటాయింపులు అంచనా మాత్రంగా చేయడం జరుగుతుంది కాబట్టి మొత్తం రిసోర్స్ ఎన్వలప్ కు అదనంగా 25% చేర్చుకుని కేటాయింపులు చేసుకోవచ్చు. ఉదాహరణకు ఒక గ్రామపంచాయతీకి రూ. 5,00,000/- లు అన్ని రకాలుగా అందుబాటులో ఉంటే, దానిని రూ. 6,25,000/- ల వరకూ కేటాయింపులు చేయవచ్చు.

**ముఖ్య గమనిక: ప్రతి గ్రామపంచాయతీ తయారుచేసే గ్రామపంచాయతి అభివృద్ధి ప్రణాళికలో గ్రామపంచాయతీ ఎంపిక చేసుకుని, సంకల్పం చేసిన థీముకు సంబంధించి చేర్చిన పనులు/ కార్యకలాపాలపై కనీసం 25% అన్ టైడ్ (FFC/SFC/OSR ) నిధుల నుండి కేటాయించాలి.**

- ✓ **గ్రామపంచాయతీ OSR :** గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలోని పనులకు, గ్రామపంచాయతీ స్వంత ఆర్థిక వనరులను ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994 సెక్షన్ 75లోని నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు నెం.19 ది.24.03.2017 మరియు నెం. 57 ది. 13.02.2019 ప్రకారం మాత్రమే ఈ దిగువ తెల్పిన విధంగా కేటాయించాలి.
    1. సిబ్బంది వేతనములు-30% నుండీ 50%
    2. పారిశుద్ధ్యం -15%
    3. వీధి దీపాలు -15% ( CC చార్జిలతో సహా )
    4. మంచినీటి సరఫరా -15% ( CC చార్జిలతో సహా )

5. రోడ్లు, కల్వర్టులు,వంతెనలు వగైరా –10%
6. చిల్లర ఖర్చులు –05%
7. ఆరోగ్యం, విద్య, సంక్షేమం, వ్యవసాయం, పశుపోషణ & ఇతర శాఖలకు సంబంధించిన అంశాల నిమిత్తం ఖర్చు – 10%

✓ **15వ కేంద్ర ఆర్థిక సంఘం నిధులు:** ఈ నిధులను ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 20, ది. 12.05.2022 లోని నియమాల మేరకు ఈ దిగువ తెల్పిన విధంగా కేటాయింపులు చేయాలి.

1. బేసిక్ గ్రాంటు (అన్ టైడ్) 40%
2. టైడ్ గ్రాంటు 60%
    a. టైడ్ గ్రాంటు మొత్తంలో సగం (50%) పారిశుద్ధ్య నిర్వహణకు మరియు మిగతా సగం (50%) త్రాగు నీటి సరఫరా, నీటి సంరక్షణ మరియు పరిరక్షణ కోసం ఉపయోగించాలి.

✓ **ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల నిధులు:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన నియమాల ప్రకారం కేటాయింపులు చేయాలి.

**గమనిక: 2024–25 సంవత్సరమునకు ఇప్పటికే బడ్జెట్ తయారుచేసి ఆమోదం పొందిన గ్రామపంచాయతీలు, ఆమోదించబడిన బడ్జెట్టులో కేటాయించిన ఆర్థిక వనరులనే ప్రణాళికలో చేర్చిన ఆయా రంగాల క్రింద చేపట్టే పనులకు చూపించాలి. ఒకవేళ ఇంకా బడ్జెట్టు తయాచేయనట్లయితే, ఈ ప్రణాళికలో చేర్చిన ఆయా రంగాల క్రింద చేపట్టే పనులకు చూపిన ఆర్థిక వనరుల మొత్తాలనే బడ్జెట్ డాక్యుమెంటుగా తయారుచేసి ఆమోదం పొందాలి.**



| Compulsory Common Activities carried out in All Gram Panchayats | | | | | |
|---|---|---|---|---|---|
| **S. No** | **Theme** | **Activity Name** | **Type of Work** | **Type of Gran to be Allocated** | **Nature of Work** |
| 1 | Theme 2 | Maintenance of Health Sub-Centres (సంక్షేమ కార్యకలాపాలు 10%) | Public Works | Untied Grants | Maintenance |
| 2 | Theme 2 | Wall painting on Child health - (సంక్షేమ కార్యకలాపాలు – 10%) | Public Works, Beneficiary Oriented Programmes | Untied Grants | New/Fresh |
| 3 | Theme 3 | Maintenance of child friendly toilets in AWC (సంక్షేమ కార్యకలాపాలు 10%) | Public Works | Untied Grants | Maintenance |
| 4 | Theme 2 & 3 | Weighing machine distribution in AWC (సంక్షేమ కార్యకలాపాలు 10%) | Health | Beneficiary Oriented Programmes | Untied Grants |
| 5 | Theme 4 | Providing piped water supply to public institutions (AWC) (సంక్షేమ కార్యకలాపాలు 10%) | Drinking water | Public Works | tied Grants |
| 6 | Theme 4 | Platform construction at community drinking water (త్రాగు నీటి సరఫరా – 15%) | Health | Public Works | Untied Grants |
| 7 | Theme 4 | Chlorinization of drinking water source (త్రాగు నీటి సరఫరా – 15%) | Public Works | Untied Grants | Maintenance |
| 8 | Theme 4 | Construction of new Piped Water Supply schemes (15FC – టైడ్ నిధులు) | Public Works | Untied Grants | New/Fresh |
| 9 | Theme 4 | Converting abandoned bore wells into water recharging structure (15FC – టైడ్ నిధులు) | Public Works | tied Grants | New/Fresh |
| 10 | Theme 4 | Creation of a new source of drinking water - (15FC – టైడ్ నిధులు) | Public Works, Beneficiary Oriented Programmes | tied Grants | New/Fresh |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 11 | Theme 4 | Creation of a new rainwater harvesting structure - (15FC – టైడ్ నిధులు) | Public Works | tied Grants | New/Fresh |
| 12 | Theme 4 | Augmentation of existing sources of Drinking Water - (15FC – టైడ్ నిధులు) | Public Works | tied Grants | Maintenance |
| 13 | Theme 4 | Maintenance of traditional Ponds / Tanks (త్రాగు నీటి సరఫరా – 15%) | Public Works | Untied Grants | Maintenance |
| 14 | Theme 4 | Maintenance of Water treatment plant (త్రాగు నీటి సరఫరా – 15%) | Public Works | Untied Grants | Maintenance |
| 15 | Theme 4 | Operation & Maintenance of piped water supply system (త్రాగు నీటి సరఫరా15%) | Public Works | Untied Grants | Operational/ Maintenance |
| 16 | Theme 4 | Purchase of water testing kit (త్రాగు నీటి సరఫరా – 15%) | Public Works | Untied Grants | New/Fresh |
| 17 | Theme 4 | Payment of re-occurring electricity charges of intra-village water supply systems (15FC – టైడ్ నిధులు / త్రాగు నీటి సరఫరా – 15%) | Public Works | tied Grants | Operational |
| 18 | Theme 4 | Drainage line for grey water (పారిశుద్ధ్యం – 15%) | Public Works | Untied Grants | New/Fresh |
| 19 | Theme 4 | Piped water supply to HH (త్రాగు నీటి సరఫరా – 15%) | Public Works | Untied Grants | New/Fresh |
| 20 | Theme 4 | Platform construction at community drinking water (త్రాగు నీటి సరఫరా – 15%) | Public Works | Untied Grants | New/Fresh |
| 21 | Theme 4 | Rejuvenation and desilting of tank/ water body (త్రాగు నీటి సరఫరా – 15%) | Public Works | tied Grants | New/Fresh |
| 22 | Theme 4 | Repair of pipe drinking water (త్రాగు నీటి సరఫరా – 15%) | Public Works | Untied Grants | Maintenance |
| 23 | Theme 5 | Creation of drainage channel for management of grey water (పారిశుద్ధ్యం – 15%) | Public Works | tied Grants | New/Fresh |
| 24 | Theme 5 | Payment of honorarium to swachhagrahis (సిబ్బంది జీతాలు 30% & 15 FC) | Public Works | tied Grants | Operational |
| 25 | Theme 5 | Purchase of equipment (including safety equipment) for waste management (పారిశుద్ధ్యం – 15%) | Public Works | tied Grants | New/Fresh |
| 26 | Theme 5 | Purchase of litter bins to be fixed at public places (పారిశుద్ధ్యం – 15%) | Public Works | tied Grants | New/Fresh |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 27 | Theme 5 | Purchase of segregation bins to be fixed at public places (పారిశుద్ధ్యం – 15%) | Public Works | tied Grants | New/Fresh |
| 28 | Theme 5 | Purchase of Tricycles/other battery -operated vehicles for door-to-door collection of waste (పారిశుద్ధ్యం – 15%) | Public Works | tied Grants | New/Fresh |
| 29 | Theme 5 | Any other operation and maintenance needs related to solid waste management (పారిశుద్ధ్యం – 15%) | Public Works | tied Grants | Operational/ Maintenance |
| 30 | Theme 5 | Operation & maintenance of Grey water management system (పారిశుద్ధ్యం – 15% & రోడ్లు, డ్రైనేజీలు – 10%) | Public Works | tied Grants | Operational/ Maintenance |
| 31 | Theme 5 | Operation & maintenance of community sanitary complex (పారిశుద్ధ్యం –15%) | Public Works | tied Grants | Operational/ Maintenance |
| 32 | Theme 5 | Operation & maintenance of composting shed/centre (పారిశుద్ధ్యం – 15%) | Public Works | tied Grants | Operational/ Maintenance |
| 33 | Theme 5 | Roadside Plantation (పారిశుద్ధ్యం – 15%) | Public Works | Untied Grants | New/Fresh |
| 34 | Theme 5 | Use of LED bulbs/LED tube lights for street lights (వీధి దీపాలు – 15%) | Public Works | Untied Grants | New/Fresh |
| 35 | Theme 5 | Use of agriculture residue, animal waste for composting, manuring and mulching (పారిశుద్ధ్యం – 15%) | Beneficiary Oriented Programmes | Untied Grants | New/Fresh |
| 36 | Theme 6 | Maintenance of Street Lights (వీధి దీపాలు – 15%) | Public Works | Untied Grants | Maintenance/ New/ Fresh |
| 37 | Theme 6 | Procurement of Diesel and Petrol for Tractor, Generator, Office vehicles etc. (పారిశుద్ధ్యం – 15%) | Public Works | Untied Grants | Maintenance |
| 38 | Theme 6 | Repairing and maintenance of roads (రోడ్లు, డ్రైనేజీలు – 10%) | Public Works | Untied Grants | Maintenance |
| 39 | Theme 6 | Construction of roads (రోడ్లు, డ్రైనేజీలు – 10%) | Public Works | Untied Grants | New/Fresh |
| 40 | Theme 6 | Bharat Net Wifi Facility/ Internet / Telephone (కంటింజెన్సీలు – 5%) | Public Works | Untied Grants | Operational |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | Theme 6 | Procurement of Computer, Printer, UPS, etc (కంటింజెన్సీలు – 5%) | Public Works | Untied Grants | Operational |
| 41 | Theme 6 | Procurement of Furniture (కంటింజెన్సీలు – 5%) | Public Works | Untied Grants | Operational |
| 42 | Theme 6 | Installation of Street Lights (వీధి దీపాలు – 15%) | Public Works | Untied Grants | Maintenance, New/Fresh |
| 43 | Theme 6 | Annual Expenses - Water Charges, Postal, Electricity Bills, Internet Bill, Printing Charges (కంటింజెన్సీలు – 5%) | | | |
| 44 | Theme 7 | Campaigning on different healthy practices (సంక్షేమ కార్యకలాపాలు 10%) | Public Works | Untied Grants | New/Fresh |
| 45 | Theme 8 | Wage/ Honorarium/ Remuneration to Staff (సిబ్బంది జీతాలు 30%) | Beneficiary Oriented Programmes | Untied Grants | Operational |
| 46 | Theme 8 | Maintenance of Public notice/ Public Information Board (PIB) (కంటింజెన్సీలు5%) | Public Works | Untied Grants | Maintenance |
| 47 | Theme 8 | Maintenance/ Upgradation of Gram Panchayat Bhawan (రోడ్లు, డ్రైనేజీలు – 10%) | Public Works | Untied Grants | Maintenance/ Upgradation |
| 48 | Theme 8 | Electricity Connection/ Electricity bill payment in Gram Panchayat Bhawan (కంటింజెన్సీలు – 5%) | Public Works | Untied Grants | Maintenance |
| 49 | Theme 8 | Identification/ Preparation of Beneficiary list for social Welfare & Social Assistance Programmes (కంటింజెన్సీలు – 5%) | Public Works | Untied Grants | New/Fresh |
| 50 | Theme 9 | Maintenance of Sanitation vending machine and incinerators (పారిశుద్ధ్యం 15%) | Public Works | tied Grants | Maintenance |

నోట్:

1. పై టేబుల్ లో చెప్పిన పనులు గ్రామ పంచాయతీ నందు తప్పనిసరిగా చేర్చినదీ, లేనిదీ మండల మరిశీలన బృందం (**Mandal Scrutiny Team**) తప్పనిసరిగా నిర్ధారించుకోవాలి. ఈ విషయంలో మండల టీం పూర్తి బాధ్యత వహించాలి.

2. గ్రామపంచాయతీ బడ్జెట్టు నందు ఇతర శాఖల కార్యకలాపాలపై ఖర్చు చేయవలసిన 10% నిధులతో చేపట్టదగిన పనుల వివరాలను చివరన అనెక్జర్ లో పొందుపరచబడినవి.

**స్టెప్: 10: రెండవ గ్రామ సభ నిర్వహణ**: మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి షెడ్యూల్ చేసిన తేదీన రెండవ గ్రామ సభను నిర్వహించాలి. మొదటి గ్రామ సభ నిర్వహణ విషయంలో రికార్డు నిర్వహించిన మాదిరిగానే, ఈ గ్రామ సభ రికార్డును కూడా నిర్వహించాలి. ఈ గ్రామ సభలో స్టెప్ 8 ప్రకారం తయారు చేసిన పనుల జాబితాను, స్టెప్ 7 మరియు 9 ప్రకారం అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులు మరియు కేతాయించవలసిన విధి విధానాలను గ్రామ సభకు చదివి వినిపించాలి. ఆ తర్వాత 2024-25 సంవత్సరపు GPDP ద్వారా చేపట్టవలసిన ముఖ్యమైన పనులను గుర్తించాలి. గుర్తించిన ముఖ్యమైన పనులకు నిధుల కేటాయింపు చేయాలి. ఈ ప్రొసీడింగ్స్ అన్నింటినీ సవివరంగా గ్రామ సభ మినిట్స్ లో నమోదు చేయాలి.

రెండవ గ్రామ సభ నిర్వహించిన తర్వాత తుదిగా గుర్తించిన పనుల జాబితా మరియు ఆ పనులకు కేటాయించిన నిధుల వివరాలతో సహా e-గ్రామ స్వరాజ్ పోర్టల్ లో సులభంగా నమోదు చేయడానికి వీలుగా నిర్దేశిత ఫార్మాట్ లో తయారు చేసి పెట్టుకోవాలి.

**స్టెప్: 11: తుది GPDP ని మండలస్థాయి టీం స్క్రూటినీ చేయుట:** మండల స్థాయి అధికారులైన MPDO, EO(PR&RD), AE PR, AE RWS మరియు ఇతర మండల స్థాయీ అధికారులతో ఏర్పాటు చేయబడిన టీము, ఆ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ తయారు చేసిన తుది GPDP ఫిజికల్ కాపీని, అందులోని వివరాలను నియమ, నిబంధనల మేరకు ఉన్నదీ, లేనిదీ మరియు చేపట్టటానికి వీలైన పనులు ఉన్నదీ, లేనిదీ పరిశీలించి, తగిన సూచనలు చేయాలి.

**స్టెప్ 9 లోని టేబుల్ నందు చెప్పిన పనులు గ్రామ పంచాయతీ నందు తప్పనిసరిగా చేర్చినదీ, లేనిదీ మండల మరిశీలన బృందం (Mandal Scrutiny Team) తప్పనిసరిగా నిర్ధారించుకోవాలి. ఈ విషయంలో మండల టీం పూర్తి బాధ్యత వహించాలి.**

**స్టెప్: 12: తుది GPDP కి గ్రామపంచాయతీ ఆమోదం:** మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు విస్తరణాధికారులు మరియ ఇతర శాఖల అధికారులతో (పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి) కూడిన మండల టీం ఇచ్చిన సూచనలను పరిశీలించి నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (GPDP) ను గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా ఆమోదించాలి. ముందుగా తయారుచేసుకున్న GPDP ఫార్మాట్ (Format) ప్రకారం e-Gram Swaraj వెబ్ పోర్టల్ నందు నమోదు చేయాలి.

**మూల సూత్రాలలో వివరించిన విధముగా గ్రామపంచాయతి అభివృద్ధి ప్రణాళిక (GPDP) లో నమోదు చేయకుండా ఎటువంటి పనిని చేపట్టుటకు 2024-2025 ఆర్థిక సంవత్సరం నుండి వీలులేదు. ఇకపై గ్రామ పంచాయతి అభివృద్ధి ప్రణాళిక (GPDP) లో నమోదుకాని పనులకు నిధులు ఖర్చుపెట్టుటకు ఎట్టి పరిస్థితులలోనూ వీలులేదు. కనుక గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను చాలా జాగ్రత్తగా తయారు చేయ వలసిన బాధ్యత సిబ్బందిపై మరియు గ్రామ పంచాయతీ పై ఉన్నది.**


## VII. e – గ్రామ్ స్వరాజ్ పోర్టల్ లో తుది GPDP అప్లోడ్:

ప్రతి గ్రామపంచాయతీ గ్రామసభలు మరియు గ్రామపంచాయతీ ద్వారా ఆమోదించుకున్న తుది గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను e – గ్రామ్ స్వరాజ్ పోర్టల్ లో మూడు దశలలో చేయవలసి ఉంటుంది.

1. గ్రామపంచాయతీ ప్రొఫైల్ అప్డేషన్
2. రిసోర్స్ ఎన్వలప్ లో ఆర్థిక వనరుల వివరాల నమోదు
3. ప్లానింగ్ విభాగంలో తుది GPDP లోని పనులను నమోదు చేసి, నిధులు కేటాయించి ప్రణాళికను పబ్లిష్ చేయడం


## *E-GramSwaraj )https://egramswaraj.gov.in/ (పోర్టల్:*

గ్రామ సభ మరియు గ్రామపంచాయతీ ఆమోదం తెలిపిన gpdp ప్లాన్ ను ప్రజలందరికి తెలియడం కోసం గ్రామ స్వరాజ్ పోర్టల్ నందు నమోదు చేయడం జరుగుతుంది దీని కొరకు .e– గ్రామ స్వరాజ్ పోర్టల్ నందు గ్రామపంచాయతీకి ఇవ్వబడిన లాగిన్ ID తో లాగిన్ అయ్యి ఈ క్రింద తెల్పిన స్క్రీన్ షాట్స్ లో చూపిన ప్రకారం ఒక్కొక్క స్టెప్ పూర్తి చేయాలి.





.


1. ముందుగా 2024-25 Financial Year ని సెలెక్ట్ చేయాలి.




2. తర్వాత గ్రామపంచాయతీ యొక్క కాంటాక్ట్ వివరాలను సరి చూసుకోవాలి.




3. ఆ తర్వాత Panchayat Profile ఆప్షన్ ను ఎంపిక చేసుకుని గ్రామపంచాయతీ ప్రొఫైల్ లోని వివరాలను అప్డేట్ చేయాలి. ప్రస్తుత పదవిలో ఉన్న సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి యొక్క  వివరాలను తప్పనిసరిగా అప్డేట్ చేయాలి.








4. ఆ తర్వాత Fund/ Resource Envelop ఆప్షన్ ఎంపిక చేసుకుని, ఆ గ్రామపంచాయతీకి లభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మరియు గ్రామపంచాయతీ స్వంత వనరులకు సంబంధించిన అంచనా ఆదాయపు విలువలను వేసి సేవ్ చేయాలి. $15^{th}$ Finance మొత్తాలు  ఆటోమేటిక్ గా పోర్టల్ లో కనిపిస్తాయి. మిగిలిన స్కీములకు సంబంధించిన మొత్తాలను మనమే నమోదు చెయ్యాలి.


## Central Schemes:




## State Schemes





## GP – OSR




కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి, గ్రామ పంచాయతీ కి లభ్యమవుతున్న నిధుల వివరాలను కుడా రిసోర్స్ ఎన్వలోప్ (Resource Envelope) లో తప్పని సరిగా చేర్చాలి. అలా చేయనట్లయితే గ్రామ పంచాయతీ ప్రణాళిక సైజు తగ్గి, తప్పనిసరిగా చేయవలసిన పనులను చేపట్టుటకు వీలుకాదు. వివరాలకు స్టెప్ –7 చూడండి.


5. ఆ తరాౌత స్క్రీన్ లో చూపిన విదంగా Planning మాడూల్ కు రావాలి.




6. ఆ తర్వాత స్క్రీన్ లో కనిపిస్తున్న వివరాలను ఈ దిగువ తెల్పిన విధంగా నింపాలి.




7. తర్వాత గ్రామ సభ/ గ్రామపంచాయతీలో ఆమోదం తెలిపిన వర్క్స్ ని Planning Module →Activity Pool → Register Activity  ఆప్షన్ సెలెక్ట్ చేసుకుంటే ఈ క్రింది విధంగా స్క్రీన్ కనిపిస్తుంది.





పై తెల్పిన విధంగా అన్ని పాయింట్లను నింపిన తర్వాత ముందుగా Save Button పై క్లిక్ చెయ్యాలి. ఎటువంటి మార్పులు, చేర్పులు లేనట్లయితే Save & Forward Button పై క్లిక్ చెయ్యాలి. ముందుగా తయారు చేసిపెట్టుకున్న పనుల వివరాలన్నీ ఈ విధంగా నమోదు చెయ్యాలి. అలా చేసిన Activities అన్నీ Plan లోకి వెళ్తాయి.


8. Operation & Maintenance పనులు కాకుండా Construction Works & Training Activities విషయానికి వచ్చేటప్పటికీ, సదరు పని యొక్క Output ని గుర్తించవలసి ఉంటుంది. ఒకవేళ వర్క్ యొక్క అవుట్ పుట్ Asset అయితే ఈ క్రింది స్క్రీన్ లో చూపిన విధంగా Asset వివరాలను అప్డేట్ చేసి సేవ్ చేయాలి. ఆ తరువాత మీ ఆక్టివిటీ ని **"Save &Forward"** చేయాలి. అప్పుడు మాత్రమే మీ Activity →Action Plan మాడ్యూల్ నండి Add సెక్షన్ లోకి వస్తుంది.




9. పనుల వివరాలన్నీ → నమోదు చేసిన తర్వాత ఈ స్క్రీన్ లో చూపినట్లు Planning Panchayat Development Plan Register Plan లోకి వెళ్లి ప్రతి Activity కి ఆయా నిధుల నిబంధనల ప్రకారం Fund Allocation చేయాలి.



10. ప్లాను లోని అన్ని పనులకు ఈ క్రింద స్క్రీన్ లో చూపిన విధంగా నిధులను కేటాయించి Save చెయ్యాలి.





ఒక పనికి Convergence విధానంలో కూడా ఫండ్ ను Allocate చేయవచ్చు.

ఉదాహరణ: అంచనా బడ్జెట్ : **5,00,000/-**


స్కీమ్స్ వారిగా బడ్జెట్ వివరములు : (15$^{th}$ **FC**: 1,00,000/- + **MGNREGS**: 4,00,000/-)

అన్ని యాక్టివిటీలకు Fund Allocation చేశాక, గ్రామ సభ తీర్మానం కాపీని అప్లోడ్ చేసి, Save & Forward to Approval బటన్ పై క్లిక్ చేయాలి.


11. అన్ని పనులను నమోదు చేసి, Fund Allocation చేసిన తర్వాత ఈ క్రింద స్క్రీన్ లో చూపిన మేరకు రెండవ గ్రామ సభలో ఆమోదించబడిన ప్రణాళిక యొక్క తీర్మానం నకలుపై సంతకం చేసిన కాపీని అప్ లోడ్ చేయాలి.




12. ఒకవేళ ఒకసారి కొన్ని పనులకు నిధులను కేటాయించి, ప్లాన్ లోకి ఫార్వార్డ్ చేసిన తర్వాత, మరికొన్ని పనులను చేర్చవలసి వచ్చినప్పుడు ఈ క్రింద స్క్రీన్ లో చూపినట్లు Planning Panchayat Development Plan Manage Plan లోకి వెళ్లి Plan Pending ఆప్షన్ ఎంపిక చేసుకుని Get Data బటన్ పై క్లిక్ చేయాలి.





12. అలా Get Data బటన్ పై క్లిక్ చేసిన తర్వాత ఈ క్రింద చూపిన మెసేజ్ కనిపిస్తుంది.




13. పై మెసేజ్ ను OK చేసిన తర్వాత Modify ఆప్షన్ ఎంపిక చేసుకున్నాక, ఈ క్రింద స్క్రీన్ లో చూపిన Include Activity (రెడ్ సర్కిల్) పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత వచ్చిన స్క్రీన్ లో కనపడుతున్న పనుల ఎదురుగా ఉన్న బాక్సులో టిక్ చేసి Include బటన్ పై క్లిక్ చేసి, ఆ పనికి కూడా Fund Allocation చేసి, చివరిగా Save & Forward బటన్ పై క్లిక్ చేయాలి.





14. ఆ తర్వాత Planning **→Manage →Plan Pending For Approval** ను క్లిక్ చేసి రెండవ గ్రామ సభ నిర్వహించిన తేదీని నమోదు చేసి, అప్పుడు మాత్రమే Submit పై క్లిక్ చేయాలి.



చివరిగా అప్ లోడ్ చేసి, Approve అయిన ప్లాన్ మొత్తాన్ని ఈ క్రింద తెల్పిన స్క్రీన్ లో చూపిన విధంగా ఎంపిక చేసుకుని Get Data పై క్లిక్ చేస్తే, సంబంధిత గ్రామపంచాయతీ యొక్క ప్లాన్ కనిపిస్తుంది.




**గమనిక :**

- మీ ప్లాన్ "Approve" కావాలంటే మనం తప్పనిసరిగా http://meetingonline.gov.in/ వెబ్ సైట్ లో AKAM Celebrations నందు థీమ్స్ సెలెక్ట్ చేసుకుని సంకల్పం ఇచ్చి తీరాలి.
- మొత్తం యాక్టివిటీలలో ఒకటైన VPRP కి సంబంధించిన యాక్టివిటీ అయి ఉండాలి.

పై చెప్పిన వివరాలు మరియు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీలో పాటించిన నియమాలు మండల మరియు జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలకు కూడా వర్తిస్తాయి.

## మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (Block Panchayat Development Plan)

- ❖ మండలంలోని అన్నీ గ్రామపంచాయతీలలో తయారయిన GPDPలను మండల ప్రజా పరిషత్తుకు పంపాలి.
- ❖ ఒకటి కంటే ఎక్కువ గ్రామపంచాయతీలలో అమలు చేయాల్సిన పనులు ఎక్కువగా ఉన్నట్లైతే వాటిని మండల పంచాయతీ స్థాయిలో పరిగణన లోనికి తీసుకుని తమ ప్రణాళిక తయారు చేసుకోవాలి .
- ❖ ఎన్నికైన ప్రతినిధులతో పాటు, బ్లాక్ లెవల్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, స్వయం సహాయక సంఘాల సమాఖ్యల నాయకులు, వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన నిపుణులు, వైద్యులు మొదలైన వారిని కూడా మండల సభ సభ్యులుగా నామినేట్ చేయాలి.
- ❖ పైన పేర్కొన్న వారితో సహా మొత్తం 50–80 మంది సభ్యులుగా ఉండవచ్చు
- ❖ మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు ఈ సభకు అధ్యక్షులుగా మరియు మండల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని కన్వీనర్గా వ్యవహరిస్తారు.
- ❖ మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను మండలంలోని అందరూ MPTC సభ్యులు, మరియు ఆ మండలానికి సంబంధించిన ZPTC సభ్యులు ఆ మండలంలోని అందరూ గ్రామపంచాయతీ సర్పంచులతో కూడిన బ్లాక్ సభ ద్వారా ఆమోదించాలి.
- ❖ ఆ విధంగా నిర్వహించ బడే ఈ సమావేశమే మండల సభగా పరిగణించబడుతుంది.
- ❖ రాష్ట్రంచే అధికారం ఇవ్వబడిన విధంగా సమర్ధ అధికారం ద్వారా ఆర్థిక విషయాలు మంజూరు చేయబడతాయి.

### మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ దశలు

- ➢ BPDP మొత్తం ప్రణాళికా ప్రక్రియ తయారీకి, ఓరియంటేషన్ కోసం ఇంటర్మీడియట్ పంచాయత్ ప్లానింగ్ కమిటీ (IPPC) ఏర్పాటు చేయ బడుతుంది
- ➢ వాతావరణ కల్పన మరియు సమాజ సమీకరణ.
- ➢ ప్రాధమిక మరియు ద్వితీయ స్థాయి సమాచార సేకరణ
- ➢ స్థితిగతుల విశ్లేషణ, పనుల నిర్వహణలో అంతరాలు (Gap ) గుర్తింపు
- ➢ లక్ష్యాల నిర్ధారణ కోసం విజనింగ్ ప్రక్రియ
- ➢ మండల సభలో వనరులు గుర్తింపు సంబంధిత కార్యకలాపాల అంచనా వేయాలి
- ➢ ప్రణాళికా అభివృద్ధి, పనుల ప్రాధాన్యీకరణ, ప్రాజెక్టుల రూప కల్పన.
- ➢ BPDP ఆమోదం, ఈ గ్రామ్ స్వరాజ్ పోర్టల్ లో నమోదు చేయడం.

## జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (District Panchayat Development Plan)

స్థానిక ప్రభుత్వంగా జిల్లా పంచాయతీలు తమ పౌరులకు ప్రాధమిక సేవలు అందజేయడం మరియు జనాభాలోని అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధికి సామాజిక న్యాయ సాధనకు ప్రణాళికలను తయారు చేసుకోవాలి. జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం కూడా మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ విధానాన్నే పోలిఉంటుంది.

- ❖ గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్తులచే తయారు చేయబడి ఆమోదం పొందిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (GPDP) మరియు బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు (BPDP) ఆ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్తుకు పంపాలి.
- ❖ ఒకటికి మించిన గ్రామపంచాయతీలలో ముఖ్యమైన మరియు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చబడని కార్యకలాపాలు మరియు మండల ప్రణాళికలో చేర్చబడని పనులు, అలాగే రెండు మూడు మండల ప్రజా పరిషత్తుల పరిధులలో ఉండి ఏ బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికాలో చేర్చబడని అంశాలు వంటివి ఈ జిల్లా ప్రణాళిక తయారీలో పరిగణనలోనికి తీసుకోబడతాయి.
- ❖ వీటికి అందనంగా జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల తయారీ అనుబంధ సూత్రాలను అనుసరించి జిల్లా పంచాయతీలు అమలు చేయ వలసిన కార్యా కలాపాల జిల్లా ప్రణాళికాలో చేర్చబడతాయి .
- ❖ ఈ ఎన్నికైన ప్రతినిధులతో పాటు, జిల్లా స్థాయి లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, స్వయం సహాయక సంఘాల సమాఖ్యల నాయకులు, వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన నిపుణులు, వైద్యులు, విద్యా వేత్తలు, ఎన్‌జిఓ లు మొదలైన వారిని కూడా జిల్లా సభ సభ్యులుగా నామినేట్ చేయబడతారు.
- ❖ జిల్లా లోని అందరూ ZPTC సభ్యులు, మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు /ఉపాధ్యక్షులు మరియు ఆ జిల్లాలోని 5 గురు గ్రామపంచాయతి సర్పంచ్ లతో కూడిన జిల్లా సభను నిర్వహించాలి.
- ❖ ఆ విధంగా నిర్వహించబడే ఈ సమావేశమే జిల్లా సభగా పరిగణించబడుతుంది.

### జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (DPDP) తయారీ దశలు

- ➢ ప్రతి జిల్లాకు ఒక జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికా కమిటీ (DPDPC) ఏర్పాటు చేయాలి. ఇది ఫెసిలిటేషన్ మరియు మొత్తం ప్రణాళికా ప్రక్రియను చూస్తుంది.
- ➢ వాతావరణ కల్పన మరియు సమాజ సమీకరణ.
- ➢ ప్రాధమిక మరియు ద్వితీయ స్థాయి సమాచార సేకరణ
- ➢ స్థితిగతుల విశ్లేషణ, పనుల నిర్వహణలో అంతరాల (Gap ) గుర్తింపు
- ➢ లక్ష్యాల నిర్ధారణ కోసం విజనింగ్ ప్రక్రియ
- ➢ అభివృద్ధి స్థితి నివేదిక (దశ)
- ➢ జిల్లా సభలో వనరులు గుర్తింపు, సంబంధిత కార్యకలాపాల అంచనా జరుగుతుంది.
- ➢ ప్రణాళికా అభివృద్ధి, ప్రాధాన్యీకరణ, ప్రాజెక్టుల రూప కల్పన.
- ➢ DPDP ఆమోదం ఈ గ్రామ్ స్వరాజ్ పోర్టల్ లో అప్లోడు చేయడం.
- ➢ అమలు పర్యవేక్షణ, ఫలితాల విశ్లేషణ

**జాతీయ పంచాయతీ అవార్డులు:**

రాష్ట్రంలోని ఆయా పంచాయతీలు ఎంపిక చేసుకుని, సంకల్పం చేసుకున్న అంశాలతో (థీములలో) పాటు అన్ని థీములలో మూడు స్థాయిలలోని పంచాయతీలు సాధించిన ప్రగతి ఆధారంగానే ఉత్తమ గ్రామపంచాయతీలు, మండల & జిల్లా ప్రజా పరిషత్తులను ఎంపిక చేసి, జాతీయ స్థాయిలో ఈ దిగువ తెల్పిన రెండు కేటగిరీలలో అవార్డులను ప్రతి సంవత్సరం కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఇవ్వడం జరుగుతుంది.

i. దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ (సంకల్పం చేసుకున్న థీములో సాధించిన ప్రగతి ఆధారంగా)

ii. నానాజీ దేశ్ ముఖ్ సర్వోత్తం పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ (అన్ని థీములలో సాధించిన ప్రగతి ఆధారంగా)

★★★

# Annexure

| గ్రామపంచాయతీ బడ్జెట్టు నందు ఇతర శాఖల కార్యకలాపాలపై ఖర్చు చేయవలసిన 10% నిధులతో చేపట్టదగిన పనులు | | | |
|---|---|---|---|
| వ.నెం. | రంగం పేరు | చేపట్టదగిన పనుల వివరాలు | |
| I | ఆరోగ్యం | 1 | అదనపు సిబ్బంది నియామకం |
| | | 2 | మందుల కొనుగోలు |
| | | 3 | పరికరాల కొనుగోలు |
| | | 4 | బెడ్లు, దుప్పట్లు కొనుగోలు |
| | | 5 | మరుగుదొడ్ల నిర్వహణ |
| | | 6 | ప్రోత్సాహకాలు |
| | | 7 | హాస్పిటల్ కు రవాణా సదుపాయం |
| | | 8 | రోగులకు నీడ సౌకర్యం కొరకు చెట్ల పెంపకం |
| | | 9 | IEC కార్యకలాపాలు |
| | | 10 | స్థానికంగా గుర్తించిన ఇతర అంశాలు |
| II | విద్య | 1 | విద్యా వాలంటీర్ల నియామకం |
| | | 2 | టీచర్ లకు ప్రోత్సాహకాలు |
| | | 3 | త్రాగు/వాడుక నీటి సదుపాయం |
| | | 4 | మరుగుదొడ్ల సౌకర్యం |
| | | 5 | ఇన్సినిరేటర్/ శానిటరీ ప్యాడ్ల పంపిణీ |
| | | 6 | విద్యుత్ సౌకర్యం |
| | | 7 | మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు |
| | | 8 | ఆటస్థలం లెవెలింగ్ |
| | | 9 | స్పోర్ట్స్ కిట్ / ఫస్ట్ ఎయిడ్ కిట్ |
| | | 10 | ఇంకుడు గుంటలు |
| | | 11 | అనాథ విద్యార్థులకు ఆసరా |
| | | 12 | IEC కార్యకలాపాలు |
| | | 13 | స్థానికంగా గుర్తించిన ఇతర అంశాలు |
| III | వ్యవసాయం | 1 | నూర్పిడి కళ్ళాలు |
| | | 2 | ఎరువు గుంటలు |

| | | | |
|---|---|---|---|
| | | 3 | పంట కాలువలు, కుంటలు |
| | | 4 | పొలాలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణం |
| | | 5 | జంగిల్ క్లియరెన్స్ |
| | | 6 | మినీ గ్రెయిన్ బ్యాంకుల నిర్మాణం |
| | | 7 | మహిళా రైతులకు ప్రోత్సాహకాలు |
| | | 8 | సేంద్రీయ వ్యవసాయాన్ని చేపట్టిన రైతులకు ప్రోత్సాహకాలు |
| | | 9 | IEC కార్యకలాపాలు |
| | | 10 | స్థానికంగా గుర్తించిన ఇతర అంశాలు |
| IV | పశు సంవర్ధన | 1 | ఆసుపత్రి భవన నిర్మాణం |
| | | 2 | త్రాగు నీరు/ మరుగుదొడ్ల సౌకర్యం |
| | | 3 | ట్రేవిస్ నిర్మాణం |
| | | 4 | నీటి తొట్టిల నిర్మాణం |
| | | 5 | మందులు కొనుగోలు |
| | | 6 | గడ్డి పెంపకం (అజోల్లా మొదలైనవి) |
| | | 7 | పశువుల హాస్టల్ ఏర్పాటు |
| | | 8 | IEC కార్యకలాపాలు |
| | | 9 | స్థానికంగా గుర్తించిన ఇతర అంశాలు |
| V | సంక్షేమం | 1 | మహిళా ప్రజా ప్రతినిధులకు మండల కార్యాలయంలో విశ్రాంతి గది |
| | | 2 | పాటశాలలో ఇన్సునరేటర్ |
| | | 3 | కిశోర బాలికలకు శిక్షణ |
| | | 4 | శానిటరీ నాప్ కిన్స్ యూనిట్ ఏర్పాటు |
| | | 5 | అనాధలు, అభాగ్యులకు ఆహార పంపిణీ |
| | | 6 | ఆశ్రయం, వసతి సౌకర్యం |
| | | 7 | IEC కార్యకలాపాలు |
| | | 8 | స్థానికంగా గుర్తించిన ఇతర అంశాలు |
| | | 9 | అంగన్వాడీ కేంద్రాలలో వసతుల కల్పన |
| | | 10 | అంగన్వాడీ కేంద్రాలకు వెయింగ్ మిషన్లు అందచేయుట |